# సీఎం కేసీఆర్‌పై నమ్మకంతోనే చేరికలు


ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న బీజేపీ నాయకులు

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), నవంబర్ 18 : బీఆర్‌ఎస్ ప్రభుత్వం అంటే మాటలు కా కుండా చేతల ప్రభుత్వమని నమ్మకంతో ఇతర పార్టీల కార్యకర్తలు, యువకులు స్వచ్ఛందంగా బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం చిన్నచింతకుం ట మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి, శేఖర్, మహేశ్, బీజేపీ పార్టీకి చెందిన వీరేశ్, ఆంజనేయులు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, ఎంపీపీ హర్షవర్ధన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.


బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ఆల

### ఎమ్మెల్యే సమక్షంలో బీజేపీ నేతలు

కొత్తకోట, నవంబర్ 18 : పట్టణంలోని 11వ వార్డుకు చెందిన బీజేపీ నేతలు శనివారం ఆ వార్డు ఇన్‌చార్జి అయ్యన్న ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో తిరుపతి, రమేశ్, బాలరాజు, బద్రితోపాటు మరో 50మంది చేరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, మహేశ్, వికాస్, రాజుయాదవ్, శ్రీనుజీ, మన్యం, వినోద్‌సాగర్, చింటూ, అమర్, కిరణ్ పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే వాహనం తనిఖీ

కొత్తకోట, నవంబర్ 18 : ఎన్నికల్లో మద్యం, నగదు ప్రవాహం ఉండకూడదని ఎన్నికలు సజావుగా జరిగేందుకు పోలీసులు ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నారు. అందులో భాగంగా శనివారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి వాహనాన్ని పోలీసులు తనిఖీ చేశారు. అందులో నగదు ఏలాంటివి లభించలేదు.

# బీఆర్‌ఎస్‌తోనే సంక్షేమ పాలన

- కాంగ్రెస్‌కు ఓటేస్తే నీళ్లు, కరెంటు బంద్
- అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలి
- జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి


జడ్చర్లటౌన్ : గాంధీనగర్‌కాలనీలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జడ్చర్ల టౌన్, నవంబర్ 18 : నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వాదించాలని జడ్చర్ల బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 18, 26, 27 వార్డుల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. మొదటగా గాంధీనగర్ కాలనీ నుంచి ప్రచారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యేకు అడుగడునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. గాంధీనగర్‌కాలనీ, ఇందిరానగర్‌కాలనీ, నిమ్మబావిగడ్డ ప్రాంతాల్లో ఎమ్మెల్యే ఇంటింటికీ తిరుగుతూ మహిళలు, వృద్ధులను ఆప్యాయంగా పలకరించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలు, కరెంటు, నీళ్లు సరిగా ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఇందుకు ప్రజలంతా అన్నీ బాగున్నాయని చెప్పారు. బీఆర్‌ఎస్ సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంచుతూ మరోసారి కారుగుర్తుకు ఓటేసి గెలిపిస్తే ప్రతి కు టుంబానికి మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేసే మళ్లీ కరెంటు, నీళ్ల కష్టాలు తప్పవని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి, కౌన్సిలర్లు, ముడా డైరక్టర్లు, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే సమక్షంలో చేరికలు

జడ్చర్ల, నవంబర్ 18 : జడ్చర్ల మండల పరిధిలోని గ్రామాలు, మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. జడ్చర్ల మున్సిపాలిటీలోని పాతబజార్ శివాలయం వీధికి చెందిన 20మంది ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. అదేవిధంగా జడ్చర్ల లారీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మతీన్, శ్రీరాంనగర్‌కు చెందిన 20మంది యువకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారందరికీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రానున్న పది రోజులు చాలా కీలకమని, బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను కొత్తపథకాలను ప్రజలకు వివరించాలని పార్టీలో చేరిన వారికి సూచించారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే అభివృద్ధి, సంక్షేమం ఆగిపోతుందని, నీళ్లు, కరెంటుకు ఇబ్బంది అవుతుందని, మరలా చీకటిరోజు లు వస్తాయని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు.


జడ్చర్ల : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన పాతబజార్ యువకులు

# నా జీవితం మక్తల్ ప్రజలకే అంకితం

- బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చిట్టెం

మక్తల్‌టౌన్, నవంబర్ 18 : మానవ జీవితంలో జీవించిన నేను కంఠంలో తుది స్వాస ఉన్నంత వరకు మక్తల్ ప్రజల శ్రేయస్కారానికే నాజీవితాన్ని అంకితం చేస్తు, మీలో ఒకడిగా ఇదే ప్రాంతంలో ఉండిపోతానని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా బీఆర్‌ఎస్ అధినేత సీఎం కేసీఆర్ 2023 ఎన్నికల్లో మక్తల్ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించారని పేర్కొన్నారు. ప్రచారంలో భాగంగా శనివారం మక్తల్ మండలంలోని సోమేశ్వర్‌బండలో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేపట్టారు. కారుగుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టెం మాట్లాడుతూ తెలంగాణలో రైతును రాజును చేసిన ఘణత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. రైతులను నట్టేట ముంచడానికి రాబందుల్లాగా కాంగ్రెస్, బీజేపీ పార్టీలు వచ్చాయని ఆ పార్టీలను తరిమివేయ్యాలన్నారు. మక్తల్ నియోజకవర్గ ప్రజలు ఆలోచించి సంక్షేమ పథకాలను అందిస్తున్న సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు, నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారుగుర్తుపై ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. నా ప్రాణం ఉన్నంత వరకు మీతోనే ఉండి, మక్తల్ ప్రజల సమస్యలను పరిష్కరించే సైనికుడిలా ఉంటానని సూచించారు. కార్యక్రమంలో నాయకులు రాజు, మహిపాల్‌రెడ్డి, ఆశిరెడ్డి, రాజేశ్‌గౌడ్ పాల్గొన్నారు.


ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

# ‘మైనార్టీల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి’

గండీడ్, నవంబర్ 18 : మైనార్టీల అభ్యున్నతికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని రాష్ట్ర కల్లు గీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ తెలిపారు. తెలంగాణలో మత సామరస్యం లేని రాష్ట్రంగా విలసిల్లిందని తెలిపారు. పరిగి నియోజకవర్గంలో ఉమ్మడి గండీడ్ మండల పరిధిలోని కష్టపూర్ గ్రామంలో మైనార్టీల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సబ్బన్న వర్గాల సంక్షేమం, మత సామరస్యం కొనసాగాలంటే మరోసారి కేసీఆర్ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటు అవసరమున్నదన్నారు. షాదీముబారక్, మైనార్టీ గురుకుల పాఠశాలల ఏర్పాటు, ఇమామ్‌లకు గౌరవ వేతనం, రంజాన్ తోఫా, తదితర సంక్షేమ కార్యక్రమాలతో మైనార్టీల అభ్యున్నతికి పాటుపడుతున్నదని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మౌలిక సదుపాయాల సంస్థ మాజీ చైర్మన్ గొంద్ల నాగేంద్రగౌడ్, గ్రంథాలయాల సంస్థ మాజీ జిల్లా చైర్మన్ గోపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకుడు యూసుఫ్ అలీ, గండీడ్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్, మహ్మదాబాద్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మక్బుల్, మన్సూర్, గౌస్, గఫార్, ఫక్ర, వశీం సోహేల్, జానీబాయి, సోహేల్, చాందుపాషా, అయూబ్, శీరాజ్, భారత జాగృతి నాయకుడు కుమారస్వామి, మాజీ కోఆప్షన్ గఫార్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు ఉప్పరి గోపాల్, బాలవర్ధన్‌రెడ్డి, కొండారెడ్డి, కర్ణాకర్‌రెడ్డి, వడ్ల శ్రీను, మైనార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పల్లె రవికుమార్‌గౌడ్

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి


కోటకొండలో ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

నారాయణపేటరూరల్, నవంబర్ 18 : పేట నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని చూసి ప్రజలు తనకు ఓటు వేసి ఆశీర్వదించాలని పేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం పేట మండలంలోని కోటకొండలో ఇంటింటి ప్రచారం చేపట్టగా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అలాగే వందరగుట్టతండా, మాల్యాతండా, నల్లగుట్టతండాల్లో రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎస్.ఆర్.రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సహకారంతో పేట నియోజకవర్గంలో ఎన్నో రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, తాను చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించి తనకు అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ నాయకులు గ్రామా ల్లో మోసపూరిత హమీలు ఇచ్చి ఓట్లు రాబట్టుకొనే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలోని హమీలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ అంజలి, పీఏసీసీఎస్ చైర్మన్ నర్సింహారెడ్డి, జెడ్పీ కోఆప్షన్ తాజుద్దీన్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు వెంకట్రాములుగౌడ్, నాయకులు వేపూరిరాములు, సాయిరెడ్డి, కృష్ణనాయక్, దామోదర్‌రెడ్డి, ఆరిఫ్, సిద్దు చౌహాన్, మోహన్ నాయక్ పాల్గొన్నారు.


కోటకొండలో ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డికి తిలకం దిద్దుతున్న మహిళ